వాతావరణ మార్పులతో వ్యాధులు

డీఎంహెచ్‌వో కళావతిబాయి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, మే 25 : వానాకాలంలో వాతావరణ మార్పులతో వ్యాధులు ప్రబలుతాయని డీఎంహెచ్‌వో బీ.కళావతిబాయి అన్నారు. శనివారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లకు వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాకాలంలో నీరు, దోమలు వ్యాప్తిచెంది అతిసార, పచ్చకామెర్లు, గ్యాస్ట్రో ఎంటరైటీస్, మలేరియా, డెంగీ, చికూన్ గున్యా, పైలేరియా, మెదడువాపు తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. కీటకజనిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మలేరియా, పైలేరియా, మెదడు వాపు వ్యాధిని కలిగించే ఎనాఫిలిస్, క్యూలెక్స్ దోమలు మురికి గుంతలు, సెప్టిక్ ట్యాంకుల్లో ఎక్కువగా వృద్ధి చెందుతాయని తెలిపారు. డెంగీ, చికున్ గున్యా వ్యాప్తి చేసే దోమలు ఇండ్లు, పరిసరాల్లో నిల్వ ఉండే నీటిలో వృద్ధి చెందుతాయన్నారు. ఇవి పగలు కుట్టడం వల్ల డెంగీ జ్వరం వస్తుందని తెలిపారు. వారానికి ఒకరోజు డ్రై డేలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష మాట్లాడుతూ వర్షాకాలంలో క్లోరినేషన్, కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగేలా అవగాహన కల్పించాలని సూచించారు. పైపులైన్ లీకేజీలు వెంటనే సరిచేసేలా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్, పీవోఎన్‌సీడీ డాక్టర్ నాగేశ్వర్‌రావు, ప్రసాద్, మహేందర్‌రెడ్డి, పురుషోత్తమ్, కేవీ రాజు, వడ్డెబోయిన శ్రీనివాస్, ఓబిలిశెట్టి రామకృష్ణ, డీపీఓ రుక్ముద్దీన్ పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో చోరీ

- తులం బంగారం, 12 తులాల వెండి
- రూ.4.70లక్షల నగదు అపహరణ

మహబూబాబాద్ రూరల్, మే 25 : తాళాలు వేసి ఉన్న రెండు ఇళ్లలో చోరీలు జరిగాయి. ఈ ఘటనలు శనివారం పట్టణంలోని రామచంద్రపురం కాలనీలో జరిగాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక కాలనీకి చెందిన ట్రాన్స్‌కో ఉద్యోగి ఎండీ ఖదీర్ శుక్రవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి సొంత పనుల మీద కేసముద్రం వెళ్లారు. గుర్తుతెలియని దుండగులు రాత్రి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న తులం బంగారం, 12 తులాల వెండి, రూ.4వేల నగదు అపహరించారు. కాగా, పైఅంతస్తులో బానోత్ వేంకటేశ్వర్ల కుటుంబం కిరాయికి నివసిస్తోంది. వేంకటేశ్వర్లు హైదరాబాద్‌లో హాస్పిటల్ ఉద్యోగి, భార్య పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏఎన్ఎం విధులు నిర్వహిస్తున్నారు. డ్యూటీ కోసం వేంకటేశ్వర్లు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు వెళ్లగా, భార్య హాస్పిటల్‌కు డ్యూటీకి వెళ్లారు. వీరు రైస్‌మిల్లు నిర్మాణం కోసం అప్పుగా తెచ్చిన రూ.4.70లక్షల నగదు ఇంట్లోని బీరువాలో ఉంచారు. ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు బీరువాను పగులగొట్టి, అందులోని రూ.4.70లక్షలను అపహరించారు. ఉదయం ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండడంతో బాధితులు 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భూదాన్ భూములను పేదలకు పంచాలి

చిన్నగూడూరు, మే 25: మండల కేంద్రంలో ఉన్న భూదాన్ భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ మహబూబ్‌అలీకి వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 170లో ఉన్న నాలుగున్నర ఎకరాల భూదాన్ భూములను కొందరు స్థానిక రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఆ భూమిని నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలని కోరారు. స్థానికులు వీరస్వామి, సూరయ్య, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

నర్సింహులపేట, మే 25: మండలంలోని జయపురంలో శనివారం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. మక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టగా విస్తరించి ప్రమాదవశాత్తు రైతు మందుల రవికి చెందిన గడ్డివాముకు మంటలు అంటుకున్నాయి. దీంతో 200 మోపుల గడ్డి కాలిపోయింది. గ్రామస్తులు చేరుకోగా అప్పటికే గడ్డివాము దగ్ధమైనట్లు తెలిపారు.

ఆరుగురిపై కేసు నమోదు

దంతాలపల్లి, మే 25: మండలంలోని కుమ్మరికుంట్లలో జరిగిన ఘర్షణలో ఆరుగురిపై కేసు నమోదైనట్లు ఎస్సై కరుణాకర్ శనివారం తెలిపారు. ఈనెల 16న భూ తగాదాలో జరిగిన ఘర్షణలో ముగ్గురికి గాయాలు కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు ఘర్షణకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తొర్రూరు: అమ్మాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర: గంట్లకుంటలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆఖరు రోజు జోరుగా ప్రచారం

- బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులు

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి తరపున పార్టీ నాయకులు చివరి రోజు శనివారం జోరుగా ఇంటింటా ప్రచారం చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచారు. రాకేశ్‌రెడ్డి విదేశాల్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి ప్రజా సేవ కోసం వచ్చారని, ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు గ్రాడ్యుయేట్స్‌ను కోరారు.

మహబూబాబాద్: క్రీడాకారులను ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మే 25: మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మార్వాడీ యువమంచ్ ఆధ్వర్యంలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులను కలిశారు. గ్రాడ్యుయేట్స్, ఉద్యోగులు సామాజిక స్పృహ కలిగిన రాకేశ్‌రెడ్డికి విలువైన ఓటు వేయాలని ఆయన కోరారు. అంతకుముందు పట్టణంలోని వివేకానందా సెంటర్‌లో మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు కొనసాగుతుండగా పరిశీలించారు. త్వరలో పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఫ్లోర్‌లీడర్ చిట్యాల సనార్థన, గోగుల రాజు, డౌలాగర్ శంకర్, చిదిరా శరత్, దండెబోయిన వెంకన్న ఉన్నారు.

ఇస్లావత్ ఎస్ తండాలో..

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇస్లావత్ ఎస్ గ్రామ పంచాయతీలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్‌నాయక్ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా వ్యక్తిగత అవసరాల కోసం బ్లాక్ మెయిల్ చేస్తాడని తెలిపారు. విద్యావంతుడు, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

అమ్మాపురంలో..

తొర్రూరు: మండలంలోని అమ్మాపురంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఏనుగుల రాకేశ్‌రెడ్డి తరపున ఓటు అభ్యర్థించారు. పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని శాసన మండలికి పంపాలని కోరారు. యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేశ్, నాయకులు యాసారపు వెంకటేశ్వర్లు, మార్క శ్రీనివాస్‌గౌడ్, బొమ్మెర బాషా, జనగాం యాకయ్య, ఏనుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

గంట్లకుంటలో..

పెద్దవంగర: మండలంలోని గంట్లకుంటలో రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలో విద్యావంతుడు రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, బ్లాక్‌మెయిర్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. మాజీ సర్పంచ్ భాస్కర్‌రావు, స్వామి, సుమన్, నాగరాజు, పూర్ణచందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

చిన్ననాగారంలో..

ఇనుగుర్తి: చిన్ననాగారంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రశ్నించే గొంతుకైన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు తొలిప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. వడపెల్లి కొండయ్య, బైరు కొమురయ్య, భూక్య బాలాజీనాయక్, బొబ్బల ముత్తయ్య, బైరు భద్రయ్య, నిడిగంటి యాదగిరి పాల్గొన్నారు.

కుమ్మరికుంట్లలో..

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్లలో ఎంపీటీసీ సభ్యుడు దుబ్బాకుల వెంకన్న పట్టభద్రులను కలిసి రాకేశ్‌రెడ్డి తరపున ఓట్లు అభ్యర్థించారు. రాకేశ్‌రెడ్డి విదేశాల్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ చేసేందుకు వచ్చారని ఆయన తెలిపారు. గెలిపిస్తే నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతారని పేర్కొన్నారు. సోషల్ మీడియా అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పులుసు చంద్రమౌళి, నాయకులు రాచకొండ రామ్మూర్తి, గుండె రాంనర్సయ్య, మంగి రామ్మూర్తి, అనంతరాములు, కమలాకర్, శ్రీను, చంద్రు పాల్గొన్నారు.

జగ్గతండాలో..

నర్సింహులపేట : మండలంలోని జగ్గతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ కలిశారు. నిరుద్యోగుల పక్షాన పోరాడే బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీరా హోలినాయక్, వంశీ, లింగ్యా, వీరన్న ఉన్నారు.

ఇనుగుర్తి: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట : జగ్గతండాలో పట్టభద్రుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ దేవేందర్

మహబూబాబాద్ రూరల్: రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న లక్ష్మణ్‌నాయక్

పేకాటరాయుళ్ల అరెస్ట్

బయ్యారం, మే 25: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ఎస్సై మౌలానా తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గంధంపల్లిలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. తొమ్మిది మందిని అరెస్ట్ చేసి, రూ.40,850 నగదు, 5సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి : ఎంపీవో

డోర్నకల్, మే 25: పల్లెల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీవో మీర్జా మున్వర్‌బేగ్ అన్నారు. శనివారం మండలంలోని పెరుమాండ్లసంకీస, రాముతండా, చిల్కోడు, కొత్త దుబ్బతండా, మల్లయ్యకుంట తండా గ్రామ పంచాయతీల్లో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పల్లెప్రకృతి వనాలు, డంపింగ్‌యార్డు, వైకుంఠధామం, నర్సరీ నిర్వహణపై విస్తృతంగా ఎంపీవో తనిఖీలు చేసి మాట్లాడారు. పల్లెప్రగతిపై ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. జీపీ నిర్వహణ రికార్డులను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులకు పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు లోకేశ్, నవీన్, కల్యాణ్ పాల్గొన్నారు.

కొత్త దుబ్బతండాలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ఎంపీవో మీర్జా మున్వర్ బేగ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర॥ 9490421153, 9652979107
KMM_11663

WANTED

jobs Apply Now!

★Wanted experience Male & Female Teachers Nursery to 10th (E/M), Good Salary for Fluent English for all Subjects. Elohim School, Kommala, Wgl. Cell: 9390112329, 7702026999.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-00

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11654

CHANGE OF NAME

I, YESIREDDY NEERAJA, W/o. YESIREDDY LAXMINARAYANA (New Name), (purpose of Passport) previously Named YESIREDDDY NEERAJA, W/o. LAXMINARAYANA YESIREDDY (Old Name), resident of H.No. 20-15-78, Perukawada, East Fort Warangal, Warangal Dist., T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

★I, MUTHINENI SUMALATHA (New Name), previously called MUTHINANE KEERTHANA (Old Name), and R/o. H.No. 4-66, Geesugonda Village and Mandal, Warangal Dist., T.S., India, and solemnly declare.
NTW-00

శుభవార్త

★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ఓట్ల లెక్కింపు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మే 25: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం పార్లమెంట్ ఓట్ల లెక్కింపు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం ఐడీవోసీలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన అసిస్టెంట్, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్‌ను అనుసరించి కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. విధివిధానాలను మాస్టర్ ట్రైనర్ల నుంచి అవగాహన పొందాలన్నారు. అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సవ్ టొప్పో, ఎం.డేవిడ్, ఎన్నికల కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నర్సింహస్వామి పారువేట

నర్సింహులపేట, మే 25: మండల కేంద్రంలోని కపిలగిరి గుట్టపై ఉన్న యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో స్వామివారు, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి కల్యాణంలో భాగంగా శనివారం ఘనంగా పారువేట (బండ్లు తిరిగే) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

గ్రామంలో లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవ విగ్రహాంను ఊరేగిస్తున్న భక్తులు

పాలిథిన్ కవర్లు వాడితే జరిమానా తప్పదు

డోర్నకల్, మే 25: పట్టణంలో వ్యాపారులు పాలిథిన్ కవర్లను వినియోగిస్తే జరిమానా తప్పదని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ హెచ్చరించారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని కూరగాయలు దుకాణాలు, హోటల్, జ్యూస్ పాయింట్స్ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొందరిని జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ పాలిథిన్ కవర్లు వినియోగిస్తే ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, వాటి వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్రజలు చేతి సంచులను వాడాలని సూచించారు. వార్డు ఆఫీసర్ మహేశ్వర్, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్స్ సురేశ్, కృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాలిథిన్ కవర్లను తనిఖీ చేస్తున్న మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

డోర్నకల్, మే 25: తోడేళ్లగూడెం శివారులో ఎస్సారెస్పీ కాల్వ పక్కనున్న మిషన్ భగీరథ పైపు నాలుగు రోజుల కింద లీకై తాగునీరు వృథాగా పోతోంది. గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదు. వృథాగా పోతున్న తాగునీరు మురికికాల్వలో కలుస్తున్నాయి. తాగునీరు వృథా కాకుండా అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

తోడేళ్లగూడెంలో భగీరథ పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న తాగునీళ్లు

నకిలీ సీడ్స్ అమ్మితే క్రిమినల్ కేసులు పెట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న పాయం చిన్న చంద్రన్న

మహబూబాబాద్ రూరల్, మే 25 : వానాకాలం సీజన్‌లో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సాగుకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించాలన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు పట్టుబడుతున్నాయని, జిల్లా వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి అమ్మకాలు చేస్తున్నవారి షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, జగ్గన్న, పాపారావు, శంకరయ్య, కొమురయ్య, పైండ్ల యాకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

బయ్యారం, మే 25: బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ఫీల్డ్ కోఆర్డినేటర్ చల్లా సమర అన్నారు. మండలంలోని నామాలపాడులోని ఉపాధి హామీ కూలీలకు మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల అనేక ఇబ్బందులు పడతారని, గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 100, 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పారిశుధ్య కార్మికులను వేధిస్తే కఠినచర్యలు తీసుకోవాలి

తొర్రూరు, మే 25: పారిశుధ్య కార్మికులను వేధించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) బ్రాంచ్ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని బొమ్మలరామారం ఏరియాలో పారిశుధ్య కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడిన సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్, సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ప్రణయ్‌ని కఠినంగా శిక్షించాలన్నారు. మున్సిపల్ సిబ్బందిపై అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని, హేళనతో అవమానాలను భరిస్తున్నారని తెలిపారు. మురికి పనిచేస్తున్న సిబ్బందిని కొందరు అధికారులు దుర్భాషలాడుతున్నారని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులపై లైంగిక వేధింపులకు పాల్పడినా, అవమానకరంగా మాట్లాడినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేకుంటే మున్సిపల్ సిబ్బంది ఆందోళనబాట పట్టక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మహేందర్, కోశాధికారి అర్వపల్లి వెంకన్న, యూనియన్ జిల్లా నాయకులు మంగళపల్లి భిక్షపతి, రామస్వామి, సోమయ్య, నవీన్, లింగయ్య, ప్రభాకర్, రమేశ్ పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

నెల్లికుదురు, మే 25: రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ లేబుల్ లేని విత్తనాలను కొనుగోలు చేయొద్దని, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దని సూచించారు. కొనుగోలు చేసేటప్పుడు లాట్ నంబర్, బ్యాచ్ నంబర్, ఎక్స్‌పైరీ తేదీ తదితరాలను పరిశీలించి తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసినప్పుడు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. విత్తన ప్యాకెట్, శాంపిల్‌గా కొన్ని విత్తనాలు, రశీదులను భద్రపరుచుకోవాలని సూచించారు. విత్తనాలను మొలకెత్తకుంటే సంబంధిత విత్తన ప్యాకెట్, శాంపిల్ విత్తనాలు, కొనుగోలు రశీదు ఆధారంగా కన్జూమర్ ఫోరంలో ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న లింగన్న

గార్ల, మే 25: వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో సూత్రపు మనోహర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు సబ్సిడీతో ఇవ్వాలని, జూన్‌లో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పరికరాలు 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జీ సక్రు, వీరభద్రం, గణేశ్, మంగీలాల్, సక్రు భద్రాజీ పాల్గొన్నారు.

ముల్కనూర్ పీహెచ్‌సీ తనిఖీ

రికార్డులు తనిఖీ చేస్తున్న డీడీఎంహెచ్‌వో అంబరీష

గార్ల, మే 25: ముల్కనూర్ పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష శనివారం తనిఖీ చేశారు. వైద